క్లుప్తంగా

అదనపు కలెక్టర్‌కు సన్మానం



సిరిసిల్ల/వేములవాడ: జిల్లా అదనపు కలెక్టర్ పూజారి గౌతమిని వేములవాడ మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి గురువారం కలెక్టరేట్‌లో కలిశారు. ఇటీవల అదనపు కలెక్టర్‌గా విధుల్లో చేరిన గౌతమిని మర్యాద పూర్వకంగా కలిసి పూలమొక్కను అందించి సత్కరించారు. ము న్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ధనుర్మాసోత్సవాలు



పూజల్లో పాల్గొన్న భక్తులు

చందుర్తి: మండలంలోని బండపల్లి , మల్యాల గ్రామాల్లోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు కనుల పండువగా సాగుతున్నాయి. గురువారం ఉదయమే భక్తులు ఆలయానికి చేరుకొని ఉత్సవాల్లో పాల్గొన్నారు. 26వ రోజున పాశుర ప్రాబవాన్ని బావాన్ని ఆలయ అర్చకులు శ్రీకొదంగుల్లా శ్రీకాంతచార్యులు, కందాలై వెంకటనర్సింహచార్యులు భక్తులకు వివరించారు.

అయోధ్య రాములోరి అక్షింతల పంపిణీ



అక్షింతలు పంపిణీ చేస్తున్న భక్తులు

ముస్తాబాద్: మండలంలోని బందనకల్‌లో అయోధ్య రాములోరి అక్షింతలను గురువారం ఇంటింటా పంపిణీ చేశారు. అక్షింతలతో శోభాయాత్ర నిర్వహించి, భక్తులకు అందించారు. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఉపసర్పంచ్ కార్తీక్‌రెడ్డి, చిగురు నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

'పాదరక్షలను గుర్తించలేదు'

తంగళ్లపల్లి: ఇటీవల మండలకేంద్రంలో అయోధ్య రాములోరి అక్షింతల శోభాయాత్రలో పక్కనున్నవారు స్వామివారి అక్షింతలను తన తలపై పెట్టారని, ఆ సమయంలో తన పాదాలకు బూట్లు వేసుకున్న విషయాన్ని గుర్తించలేదని సిరిసిల్ల మాజీ జెడ్పీటీసీ, తంగళ్లపల్లి ఎంపీటీసీ కోడి అంతయ్య అన్నారు. గురువారం రామాలయంలో క్షమాపణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తా నంటే గిట్టనివారు సామాజిక మాధ్యమాల్లో అసత్యప్రచారం చేశారని ఆరోపించారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

తంగళ్లపల్లి(సిరిసిల్ల): ఇల్లంతకుంట మండలంలోని 132కేవీ, 33కేవీ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా శుక్రవారం ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని సెస్ ఏఈ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

సన్మానం



శ్రీశైలంను సన్మానిస్తున్న నాయకులు

ఎల్లారెడ్డిపేట: మండలంలోని రాచర్లగొల్లపల్లికి చెందిన పిట్ల శ్రీశైలం కేంద్ర టెలికాం బోర్డు సభ్యుడిగా నియమించడంతో గురువారం గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. మాజీ ఏఎంసీ చైర్మన్ కొండ రమేశ్‌గౌడ్, ప్రకాశ్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

నేడు గోదా రంగనాథుల కల్యాణం

వేములవాడరూరల్: వేములవాడ మండలంలోని ఎదురుగట్ల శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం గోదా రంగనాథుల కల్యాణం నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ గంగరాజు, సర్పంచ్ సోయినేని కరుణాకర్ తెలిపారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొనాలన్నారు.

ఏటీఎంలో చోరీకి యత్నం

సిరిసిల్లక్రైం: పట్టణంలో బీవైనగర్‌లోని ఎస్‌బీహెచ్ ఏటీఎంలో ఈనెల 10న గుర్తుతెలియని చోరీకి యత్నించారు. దీనిపై సూపర్‌వైజర్ సాంబారి మహేశ్ ఫిర్యాదు మేరకు గురువారం కేసు నమోదు చేసినట్లు సీఐ ఉపేందర్ తెలిపారు.

ప్రశ్నించేతత్వంతోనే భావవ్యక్తీకరణ



కార్యశాలలో మాట్లాడుతున్న వక్తలు

- స్వేచ్ఛా వాతావరణంలోనే ఆలోచనలకు భీజం
- మాతృభాషలో పట్టుతోనే ఇతర భాషల్లో రాణించవచ్చు
- సాహిత్య సృజన కార్యశాలలో వక్తలు
- విద్యార్థులకు దిశానిర్దేశం

ఎల్లారెడ్డిపేట: విద్యార్థుల్లో ప్రశ్నించేతత్వం అలవడ్డప్పుడే వారిలోని సృజనాత్మకత వెలుగులోకి వస్తుందని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. స్వేచ్ఛా వాతావరణం కల్పించినప్పుడే వారిలో సాహిత్య సృజనకు అవకాశం దక్కుతుందన్నారు. ఎల్లారెడ్డిపేట హైస్కూల్‌లో గురువారం ప్రాణహిత ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన సాహిత్య సృజన కార్యశాల(వర్క్‌షాప్)లో పలువురు కవులు, రచయితలు, విద్యావేత్తలు పాల్గొని విద్యార్థులకు దిశనిర్దేశం చేశారు. ప్రముఖ బాలసాహితీవేత్త డాక్టర్ వీఆర్ శర్మ మాట్లాడుతూ.. పిల్లల్లో దాగి ఉన్న సృజనాత్మకతకు పదును పెట్టాలంటే స్వేచ్ఛగా మాట్లాడనివ్వాలన్నారు. ప్రశ్నించడం, నిర్భయంగా మాట్లాడడం ద్వారా కథలు చెప్పడం, పాటలు రాయడం అలవడుతుందన్నారు. సామాజిక దృక్పథంతో కథలు రాసే అవకాశం వస్తుందని పేర్కొన్నారు. రిటైర్డ్ లెక్చరర్ కె.శ్యామ్‌రావు మాట్లాడుతూ మాతృభాషలో పట్టుసాధిస్తే ఏ భాషలోనైన మాట్లాడడం, రచనలు చేయడం సులువుగా ఉంటుందని పేర్కొన్నారు. రిటైర్డ్ హెడ్‌మాస్టర్ కందుకూరి శ్రీనివాస్, రిటైర్డ్ టీచర్ పి.అంజయ్య సాహిత్య సృజన, సామాజిక దృక్పథంపై విద్యార్థులకు పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. ప్రాణహిత ట్రస్ట్ బాధ్యులు కందుకూరి రమణ ట్రస్ట్ ఆధ్వర్యంలో భవిష్యత్‌లో నిర్వహించే కార్యక్రమాలు, ట్రస్ట్ లక్ష్యాలను వివరించారు. ఈ సమావేశానికి హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు డి.హన్మాండ్లు అధ్యక్షత వహించగా, ప్రాణహిత ట్రస్ట్ సభ్యులు మోతె దేవిరెడ్డి, మద్దికుంట లక్ష్మణ్, ముత్యాల శ్రీనివాస్‌రెడ్డి, లింగాల సుదర్శన్, నలిమెల సత్యనారాయణ, బొమ్మకంటి రమేశ్, టి.సుధాకర్‌రావు, జేపీ అశోక్‌కుమార్ పాల్గొన్నారు.

స్వేచ్ఛగా మాట్లాడనివ్వాలి



పిల్లలను స్వేచ్ఛగా మాట్లాడనివ్వాలి. అప్పుడే వారిలోని సృజనాత్మకత వెలుగులోకి వస్తుంది. అది మాట్లాడొద్దు.. ఇది మాట్లాడొద్దు అని నిబంధనలు పెడితే మనసులోని భావాలు వ్యక్తపరచలేరు. సమాజంలో జరుగుతున్న సంఘటనలపై అవగాహన కల్పించాలి.

– వి.రాజేశ్వరశర్మ, బాలసాహితీవేత్త

సాహిత్యంతో మానవీయ సమాజం



వేగంగా విస్తరిస్తున్న టెక్నాలజీ సమాజాన్ని చిన్నాభిన్నం చేస్తుంది. ఈ సమయంలో సాహిత్యంతో మానవీయ సమాజాన్ని నిర్మించవచ్చు. చిన్నపాటి సమస్యలకే ఆత్మహత్యలకు చేసుకుంటున్న సందర్భాలు చూస్తున్నాం. పిల్లల్లో సాహిత్యంపై ఆసక్తిని కల్పిస్తే వారు మానసికంగా పరిపక్వత చెందుతారు. ఉన్నతమైన వ్యక్తులుగా తయారై మానవీయ సమాజం తయారవుతుంది.

– మద్దికుంట లక్ష్మణ్, కవి

కథలతో భావవ్యక్తీకరణ



పిల్లల్లో దాగి ఉన్న సృజనాత్మకశక్తిని వెలికితీసి కథలు, కవితలు, పాటల రూపంలో అక్షర రూపం దాల్చేందుకు ప్రయత్నం చేస్తారు. ఈ ప్రయత్నంతో వారిలోని భావాలు బయటకు వస్తాయి. దీని ద్వారా పిల్లల్లో నైపుణ్యాలు పెంపొందుతాయి.

– కందుకూరి శ్రీనివాస్, రిటైర్డ్ హెచ్‌ఎం

సాహిత్య సృజనతో మెదళ్లకు పదును



అభివృద్ధి చెందిన టెక్నాలజీ పిల్లల మెదళ్లను యాంత్రికరిస్తోంది. సాహిత్య సృజన ద్వారా మెదళ్లకు పదును పెట్టే అవకాశం దక్కుతుంది. ఈ కార్యశాల ద్వారా పిల్లల్లో కథలు, కవితలు రాయాలనే ఉత్సుకత కలుగుతుంది. విద్యార్థులు సైతం కథలు రాసే దిశగా ప్రయత్నాలు మొదలుపెట్టాలి.

– కె.శ్యామ్‌రావు, రిటైర్డ్ జూనియర్ లెక్చరర్

ఘర్షణల నుంచే సృజన వెలుగులోకి..



సమాజంలో జరుగుతున్న అనేక ఘర్షణలను పరిశీలించడం ద్వారా పిల్లల్లోని సృజన వెలుగులోకి వస్తుంది. సమాజాన్ని పరిశీలిస్తుంటే కథలు, కవితలు రాయాలన్న ఆలోచన వస్తుంది. కథలు, కవితలు రాయాలనే పరిస్థితులను కల్పించడమే పెద్దలుగా మన పని. ఈ కార్యశాలతో విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందుతుంది.

– కందుకూరి రమణ, రిటైర్డ్ టీచర్

నూతన కార్యవర్గాల ఎన్నిక



ఎన్నికైన కార్యవర్గ సభ్యులు

వేములవాడరూరల్: వేములవాడ రూరల్ మండల ఫొటో, వీడియో గ్రాఫర్స్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బొమ్మెన శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా దానె వేణు, ప్రధాన కార్యదర్శిగా సందెల్ల నరేశ్, కోశాధికారిగా మాంకాలి బాబు, సహాయ కార్యదర్శిగా జంకె ప్రభాకర్, కార్యవర్గ సభ్యులుగా ఎండీ అజ్జు, సింగారపు ప్రశాంత్, పాత్తూరి సుదాకర్, మర్రిపల్లి అంజయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారికి పలువురు అభినందనలు తెలిపారు.



ఎన్నికైన కార్యవర్గం

తంగళ్లపల్లి: మండలకేంద్రంలోని ధూపదీప నైవేద్య అర్చక సంఘం నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పార్నంది ఆంజనేయ శర్మ, ఉపాధ్యక్షుడిగా తెంబరవేణి రాములు, కార్యదర్శి కొమరపు శివప్రసాద్, కోశాధికారిగా జిల్లా శ్రీనివాస్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రతినిధి వెగ్గళం సంతోష్ శాస్త్రి, జిల్లా ఇన్‌చార్జి కందాళై వెంకట రమణాచార్యులు, చర్లపల్లి కాశీనాథ శర్మ, రాజమౌళి, అశోక్, సత్యం, మహేందర్ శర్మ, నవీన్ కుమార్, వేణుమనోహర్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ



వీర్నపల్లి : ప్రజాపాలనలో భాగంగా ఆరు గ్యారంటీల కోసం అందించిన దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ కొనసాగుతోంది. మండలంలోని 17 గ్రామ పంచాయతీల్లో మొత్తం 4,700 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో నరేశ్‌కుమార్ తెలిపారు. వీర్నపల్లి గ్రామపంచాయతీ నుంచి 730 దరఖాస్తులు, బాబాయి చెరువు తండా నుంచి 130 తక్కువ దరఖాస్తులు వచ్చాయని ఎంపీడీవో పేర్కొన్నారు. తహసీల్దార్ ఉమారాణి, డిప్యూటీ తహసీల్దార్ ఎలుసాని ప్రవీణ్‌కుమార్ ఆర్‌ఐ ప్రవీణ్, తదితరులు ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను పర్యవేక్షిస్తున్నారు.



ముస్తాబాద్: బందనకల్ ప్రభుత్వ పాఠశాలలో ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు



బోయినపల్లి: ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు

ముందస్తు సంక్రాంతి వేడుకలు

సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో గురువారం ముందస్తు సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాఠశాల ఆవరణలో రంగురంగుల ముగ్గులు వేశారు. అనంతరం పండుగ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు హరిదాసు, గోపి, గోపికల వేషధారణలు, సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



ఎల్లారెడ్డిపేట : గోపిక, గోపాలుడి వేషధారణలో చిన్నారులు



చందుర్తి : వివిధ వేషధారణలో నవత పాఠశాల విద్యార్థులు



వీర్నపల్లిలో..



వేములవాడ అర్బన్ : శ్రీచైతన్య పాఠశాలలో..



రుద్రంగి: కేరళ స్కూల్‌లో..



తంగళ్లపల్లి: ఒబులాపూర్‌లో ప్రభుత్వ పాఠశాలలో ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు



బోయినపల్లి: విలాసాగర్ హైస్కూల్‌లో హరిదాసు వేషధారణలో చిన్నారి

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు

ముస్తాబాద్: హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మెంగని మనోహర్ రూపొందించిన క్యాలెండర్‌ను మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ గత ఎనిమిదేళ్లుగా కేటీఆర్ సేన పేరుతో క్యాలెండర్లను రూపొందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో శీలం స్వామి, కొండెటి కృష్ణ, జహంగీర్, వేణు, అక్రమ్, శ్రావణ్, నరేందర్, సంతోష్, వెంకటేశ్, విజయ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

యువత సమాజసేవలో ముందుండాలి



చెత్త తొలగిస్తున్న ఎంపీపీ వెంకటరమణ రెడ్డి

తంగళ్లపల్లి(సిరిసిల్ల): యువత చదువుతోపాటు సమాజసేవలోనూ ముందుండాలని ఇల్లంతకుంట ఎంపీపీ వుట్కూరి వెంకటరమణ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని జంగారెడ్డిపల్లెలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల ఎన్‌ఎస్‌ఎస్ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు అన్నిరంగాల్లో రాణించాలన్నారు. ప్రత్యేక ఎన్‌ఎస్‌ఎస్ శీతాకాల శిబిరం 11 నుంచి17వరకు గ్రామంలో కొనసాగుతుందన్నా రు. సర్పంచ్ శ్రీలత నరేందర్ రెడ్డి, కళాశాల ప్రిన్సి పాల్ సీహెచ్.రాజేశ్వరరావు, అధ్యాపకులు, పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలు అమలు చేస్తాం



మాట్లాడుతున్న చక్రధర్‌రెడ్డి

సిరిసిల్లటౌన్: పదేళ్ల అధికారం ఇచ్చిన ప్రజలను బీఆర్‌ఎస్ వంచించిందని కాంగ్రెస్ నాయకుడు కనిమెని చక్రాధర్‌రెడ్డి అన్నారు. గురువారం సిరిసిల్ల ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నీళ్ల, నిధులు, నియామకాల పేరుతో గద్దెనెక్కిన బీఆర్‌ఎస్ ప్రజలకు ఏఒక్క హామీ నెరవేర్చలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ అక్కసుతో వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. బీఆర్‌ఎస్‌పై కార్యకర్తల్లో నమ్మకం సన్నగిల్లిందని చాలామంది కాంగ్రెస్‌లో చేరాలని చూస్తున్నారన్నారు. టీఎస్‌పీఎస్సీలో కేటీఆర్ అనుచరులే అక్రమాలకు పాల్పడ్డారని, వాటిపై సమగ్ర విచారణ జరుగుతుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అక్రమాలు బహిర్గతం చేస్తామన్నారు. ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ఖచ్చితంగా అమలు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు ఆకునూరి బాలరాజు, చేనేత సెల్ జిల్లా అధ్యక్షుడు గోనె ఎల్లప్ప, మాజీ ఫ్లోర్ లీడర్ యెల్లె లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వికసిత్ భారత్ సంకల్ప యాత్ర



పథకాలను వివరిస్తున్న అధికారులు

వేములవాడరూరల్: మండలంలోని నమిలిగుండుపల్లిలో గురువారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలపై వివరించారు. అర్హులైన ప్రతిఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

తంగళ్లపల్లి(సిరిసిల్ల): మండలకేంద్రానికి చెందిన చెన్నూరి పోశయ్య (30) గురువారం రాత్రి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. కామారెడ్డి జిల్లా గోసంగి కాలనీకి చెందిన పోశయ్య మూడేళ్లుగా కూలిపని చేస్తూ జీవిస్తున్నాడు. భార్యాభర్తల మధ్య తరుచూ గొడవలు జరుగుతుండేవి. దీంతో మనస్తాపానికి గురై ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి తండ్రి చెన్నూరి గంగారాం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా సత్తయ్య



తడగొండ సత్తయ్య

వేములవాడరూరల్: వేములవాడ మండల ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా తడగొండ సత్తయ్యను గురువారం మండల పరిషత్ ఉద్యోగుల సంఘం భవనంలో జిల్లా విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు బలరాం సమక్షంలో ఎన్నుకున్నారు. గతంలో ఉన్న అధ్యక్షుడు ఎస్.రాజయ్య మృతిచెందగా మళ్లీ ఎన్నికలు నిర్వహించారు. విశ్రాంత ఉద్యోగులందరూ ఏకగ్రీవంగా సత్తయ్యను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు అభినందనలు తెలిపారు. కార్యక్రమానికి జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్, గౌరవ అధ్యక్షుడు శంకరయ్య, అన్ని గ్రామాల ఉద్యోగులు పాల్గొన్నారు.

బియ్యం వితరణ



సిరిసిల్లటౌన్: సిరిసిల్ల మున్సిపల్ పరిధి శివారులోని సర్దాపూర్‌కు చెందిన వడ్ల బాలయ్య ఇటీవల మృతిచెందగా బాధిత కుటుంబాన్ని గురువారం పట్టణ కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గంభీరావుపేట ప్రశాంత్ బియ్యం, నిత్యావసరాలు అందించారు. నాయకులు నర్సయ్య, రాజు, రాములు, షాదుల్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ



అందజేసిన పుస్తకాలతో విద్యార్థులు

సిరిసిల్ల ఎడ్యుకేషన్: పట్టణంలోని నెహ్రూనగర్ ప్రాథమిక పాఠశాలలో 40 మంది విద్యార్థులకు పెద్ద బాలశిక్ష పుస్తకాలను పంపిణీ చేశారు. జెఎస్ గౌతమ్ తనతండ్రి పేరిట అర్కేమిత్ర ఫౌండేషన్ సహకారంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గణేశ్, ఉపాధ్యాయులు సునీత, మేఘమాల, ఎస్ఎంసీ చైర్మన్ తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: మండలంలోని నేరెళ్ల ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గురువారం అర్కేమిత్ర ఫౌండేషన్ చైర్మన్ అరవింద్ తనయుడు గౌతమ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పెద్ద బాలశిక్ష పుస్తకాలు, దుస్తులు పంపిణీ చేశారు. వికార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్లు అందజేత

సిరిసిల్లటౌన్: దారుల్ ఖైర్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్ల పంపిణీ చేశారు. గురువారం పట్టణంలో జరిగిన కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ ప్రారంభించారు. ఈ సందర్భంగా దారుల్ ఖైర్ సొసైటీ ప్రతినిధులను ఆమె అభినందించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ఆకుల కృష్ణ, సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎండీ ఖద్దూస్, ఎండీ.ఇన్‌కేసార్ బాబా, రఫీ, సర్వర్, సలీంపాషా, సుఫియాన్, అజ్మత్, అన్సర్‌అలీ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు

వీర్నపల్లి: మండల ఫొటోగ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం మైసమ్మ తల్లికి మొ క్కులు చెల్లించి పూజలు చేశారు. అధ్యక్షుడు జక్కు ల నరేశ్, అబ్బనవే ని తిరుపతి, భూక్య ర మేశ్, మద్దివేని లక్ష్మణ్, చింతల చిరంజీవి, భూక్య సాయి కుమార్, రాకేశ్, తదితరులు పాల్గొన్నారు.